





# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

బుధవారం 20 ఆగస్టు 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8




## ఒక్కరోజే 30 సెంటీమీటర్ల వాన

- ముంబైలో స్తంభించిన రైలు, రోడ్డు, విమాన సర్వీసులు
- వరద నీళ్లలోనే తేలియాడిన కార్లు
- రాష్ట్రవ్యాప్తంగా 10 మంది మృతి, ముగ్గురు గల్లంతు
- లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపు

6లో



## నెహ్రూ వల్ల రెండు సార్లు దేశ విభజన

- సింధూ నది జలాల ఒప్పందంతో భారత్‌కు తీవ్ర నష్టం
- 80 శాతం జలాలను పాకిస్తాన్‌కు అప్పగించారు
- నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను సరి చేస్తున్నాం
- ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- సి.పి.రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుందామని.. సహకరించాలని విపక్షాలకు విజ్ఞప్తి

# మనమంతా ఏకం కావాలి

## రాజ్యాంగ పరిరక్షకులు, వ్యతిరేకుల మధ్య ఎన్నిక

- తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పక్షాలన్నీ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలి
- ఆత్మప్రబోధనానుసారం ఓటేయాలని పిలుపు : సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- పీవీ నరసింహారావు తరువాత తెలంగాణ వ్యక్తికి మరో ఉన్నత హోదా అని వెల్లడి
- ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడం తెలుగు ప్రజలు ముఖ్యంగా తెలంగాణ ప్రజల గౌరవ ప్రతిష్టలను పెంచింది



హైదరాబాద్

ఉప రాష్ట్రపతి ఎన్నికను రాజ్యాంగ పరిరక్షకులకు, రాజ్యాంగ వ్యతిరేకులకు మధ్య జరుగుతున్న ఎన్నికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలనుకుంటున్న వారికి, ఏ పార్టీతో సంబంధం లేకుండా రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిన తెలంగాణ రైతు బిడ్డ, న్యాయ కోవిదుడు జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పక్షాలన్నీ సంపూర్ణ మద్దతునివ్వాలని కోరారు. ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడం తెలుగు ప్రజలు ముఖ్యంగా తెలంగాణ ప్రజల గౌరవ ప్రతిష్టలను పెంచిందన్నారు. ఎన్నికల కమిషన్‌ను కూడా దుర్వినియోగం చేసి, బతికున్న ఓటర్లను చనిపోయినట్లు, లేని ఓటర్లను ఉన్నవారిగా చూపిస్తూ.. ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం - మిగతా2లో

## జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయండి



- నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ ఏర్పాటు
- గత ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహం
- నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించింది
- “కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం నిబంధనల ప్రకారమే జరిగింది.
- హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్లు

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో మంగళవారం వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ - మిగతా2లో



## ఆన్‌లైన్ బెట్టింగ్‌పై ఉక్కుపాదం

- నగదు ఆధారిత గేమ్స్‌పై నిషేధం.. మూడేళ్ల జైలు, రూ.కోటి జరిమానా
- ప్రచారం చేసిన వారికి రెండేళ్ల జైలు.. రూ.50 లక్షల జరిమానా కూడా
- గేమింగ్ ప్లాట్‌ఫాంల నియంత్రణ.. కీలక బిల్లుకు కేంద్రం ఆమోదం
- ప్రజారోగ్యం దృష్ట్యా నిర్ణయం.. ఇ-స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం
- నేడు పార్లమెంటు ముందుకు బిల్లు

వివరాలు 6లో..



## ఎనర్జీ ఆడిట్‌లో తొలి ఆలయం గుట్ట

- నాలుగు ఐఎస్ఓ సర్టిఫికేషన్ పురస్కారాలు
- పత్రాలు అందుకున్న దేవాదాయ అధికారులు


# ఉపరాష్ట్రపతి బరిలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

## విపక్ష పార్టీల ఏకగ్రీవ నిర్ణయాన్ని ప్రకటించిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే



- ఇండియా కూటమి అభ్యర్థిగా ఎంపిక
- ఈ ఎన్నిక ‘సైద్ధాంతిక యుద్ధం’ అంటూ అభివర్ణన
- ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయమని వ్యాఖ్య
- ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీ పడనున్న సుప్రీం మాజీ జస్టిస్
- నేడు నామినేషన్లు దాఖలు చేయనున్న అభ్యర్థులు... సెప్టెంబర్ 9న ఎన్నికలు
- వ్యవసాయ కుటుంబంలో జన్మించి న్యాయ కోవిదుడిగా ఎదిగిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి
- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తాలూకా ఆకుల మైలారం ఆయన స్వగ్రామం

6లో



## పత్తి దిగుమతిపై సుంకం రద్దు

- 2022లో పొడుగు పింజ పత్తిపై వేసిన 11% పన్ను సెప్టెంబరు 30 వరకు నిలుపుదల
- వస్త్ర పరిశ్రమ విజ్ఞప్తి మేరకు కేంద్రం నిర్ణయం
- ట్రంప్ 50% బాదుడుతో కుదేలైన పరిశ్రమ

# తెలంగాణపై కేంద్రం వివక్ష

- యూరియా ఇవ్వకుండా రైతులను
- ఇబ్బంది పెడుతున్న మోదీ సర్కారు
- పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీల నిరసన
- ధర్నాకు ప్రియాంకగాంధీ మద్దతు




న్యూఢిల్లీ

తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని కాంగ్రెస్ ఎంపీలు ఆరోపించారు. మోదీ సర్కారు ఉద్దేశపూర్వకంగానే తెలంగాణ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. తెలంగాణకు యూరియా ఇవ్వాలని కోరుతూ పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీల నిరసన మంగళవారం కూడా కొనసాగింది. సభ ప్రారంభం కావడానికి ముందు పార్లమెంట్ ఆవరణలోని మకర్ ద్వారం వద్ద తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రఘురాంరెడ్డి, కడియం కావ్య, బలరాంనాయక్, వంశీకృష్ణ, అనిల్‌కుమార్ యాదవ్, రఘువీర్‌రెడ్డి, సురేశ్ షెట్కార్ సహా ఇతర ఇండియా కూటమి ఎంపీలు ధర్నా - మిగతా2లో

# రోడ్డుపై వరి నాట్లు నాటి నిరసన తెలిపిన వార్డు ప్రజలు

**జగిత్యాల ఆగస్ట్19 జగిత్యాల అక్షర రేఖ న్యూస్** పట్టణంలోని 38వ వార్డులో గల పార్క్ లైన్ యావరోడ్డుకు వెళ్లే దారిలో రోడ్డుపై వర్షం నీరు పడి మోర్లు లేక నీటు వాటము నీటి వాటము వెళ్ళటానికి ఆస్కారం లేకుండా ఉండటం వల్ల వార్డు ప్రజలు వరి నాట్లు నాటి నిరసన తెలియజేశారు అసలే ఇది ఇరుకుగా ఉండే దారి దీనికి తోడు రోడ్డును అస్తవస్తంగా వదిలిపెట్టి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా గాని వదిలేయడంతో నిర్లక్ష్యంగా వదిలేయడంతో వాహనదారులు పాదాచార్లకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అసలే రోడ్డు మంచిగా ఉన్నప్పుడు ఈ దారిలో ఎదురెదురుగా వాహనాలు వస్తేనే ట్రాఫిక్ జామ్ అవుతుంది దానికి తోడు రోడ్డు లో లేక వర్షం పడిన నీరు రోడ్డుపై నిలిచి వచ్చిపోయే వారికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఈ దారిపై రాత్రి పగలు లేకుండా నిత్యం వాహనాలు ప్రయాణిస్తుంటాయి దీనికి తోడు ఈ రోడ్డుపై అంబులెన్స్ వాహనాలు కూడా ప్రయాణిస్తుంటాయి నిలుపుతూ ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్నారు రోడ్డుపై కంకర అధికంగా తేలి ఉండటం వల్ల ప్రయాణికులకు తప్పని తిప్పలు గా మారింది ఇకనైనా అధికారులు స్పందించి ఈ కాలనీలో మోర్లు చేసి ప్రజలకు ఇబ్బందులు కలవకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు చాలాసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా గాని వారు తూతూ మంత్రంగా వాటిని సరిచేసి వెళ్లడం జరిగింది యధా రాజా తథా ప్రజా అన్నట్టు మళ్లీ వర్షం పడితే నీళ్లు అలాగే ఉండి వచ్చి పోయే వాళ్లకు అశోకరంగా ఉండడం మూలంగా ఈరోజు కాలనీవాసులు వరి నాట్లు వేసి వాళ్ళు నిరసన తెలియజేశారు ఈ దారిలోనే ప్రచవితికి వచ్చిన గర్భిణీలు



వాళ్లు నడుస్తుంటే జారిపడ్డ జారిపడిన రోజులు కూడా చాలా ఉన్నాయి ఒక చిన్నపాటి వర్షానికి చిత్తడిగా మారిన ఈ రోడ్డు అతిపెద్ద వర్షం పడితే చెప్పలేని పరిస్థితిగా ఏర్పడుతుందని వార్డ్ ప్రజలు వాపోతున్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం




**జమ్మికుంట, ఆగస్టు 19, అక్షర రేఖ :** జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట మండల కేంద్రంలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వేశ్వరస్వామి దేవాలయం (బొమ్మల గుడిలో) లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సత్య సాయి మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నింటి నాగేంద్ర మాట్లాడుతూ, కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా చూపించేది, నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపించేది ఫోటో, అండ్ వీడియో అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బిట్ల తిరుపతి, సభ్యులు శ్రీధర్, పవన్, విజయగిరి రాంబాబు, రత్నకుమార్, శివ, కొక్కుల శ్రీరాములు, పంజాల గణేష్, అవినాష్, కోటగిరి కుమార్, కుమార్, రోహిత్, పొనగంటి విజయ్, విగ్నేష్, రాజు, వరంగంటి శ్రీనివాస్, పొనగంటి రాజు, దొడ్డే అంజి, రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.


## ఒక ఛాయాచిత్రం వేయి పదాలకు అర్థం చెబుతుంది

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 19(అక్షర రేఖా న్యూస్):** మంగళవారం ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఫోటోగ్రాఫర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రదీప్ ను కలెక్టర్ శాలువాతో సన్మానించి మెమొంటో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఫోటోగ్రాఫర్ లందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల కార్యక్రమాలను సృజనాత్మకతను పదును పెట్టి ఫోటోలు తీయడంలో దిట్ట ప్రదీప్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు

## బాలనటుడు హర్షవర్ధన్ రావు సీరియల్స్ నుంచి సినిమాల వరకు విజయయాత్ర



**హైదరాబాద్, ఆగస్టు 18:** తన చిన్న వయస్సులోనే టెలివిజన్, సినీ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న బాలనటుడు మాస్టర్ హర్షవర్ధన్ రావు అనేక విజయాలు సాధిస్తున్నాడు. కార్తికదీపం, మా అన్నయ్య, ఝాన్సీ వంటి ఏడు పైగా ప్రసిద్ధ సీరియల్స్ లో నటించి ప్రేక్షకులను అలరించిన హర్షవర్ధన్, బాపట్ల ఎం.పి., ఉరుకు పట్టేలా వంటి చిత్రాల్లోనూ తన నటనతో మెప్పించాడు. అలాగే చోటు షార్ట్ ఫిల్మ్ లో నటించి విశేష ఆదరణ పొందాడు. ప్రస్తుతం హర్షవర్ధన్ రెండు పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తున్నాడు. వీటిలో ఒకటిని డొడ్ల జగదీష్ దర్శకత్వం వహిస్తుండగా, శ్రీ రాధాకృష్ణ ప్రొడక్షన్ నంబర్ వన్ బ్యానర్ పై జి.ఎస్. రాణి నరసింహ నృత్యరంగం పట్ల కూడా ఆసక్తి అపారం. ఆగస్టు 17న భాస్కర ఆడిటోరియంలో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు లో ఆయన చేసిన కుచిపూడి ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం మాన్వితాతో కలిసి చేసిన జంట నృత్యం సభలో హైలైట్ గా నిలిచి, ప్రేక్షకుల నుండి ఘనమైన అభినందనలు అందుకుంది. చిన్న వయస్సులోనే ఈ స్థాయిలో ప్రతిభ చూపుతున్న హర్షవర్ధన్ రావు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించబోతున్నాడని సినీప్రేమికులు విశ్వసిస్తున్నారు

## కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ మాజీ చైర్మన్ కిష్టయ్య కు మాజీ ఎమ్మెల్యే, జడ్పి ఫ్లోర్ లీడర్ పరామర్శ





**అక్షర రేఖ ఆగస్టు 19(చేర్యాల మండల ప్రతినిధి)** చేర్యాల : చేర్యాల పట్టణానికి చెందిన కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ముస్త్యాల కిష్టయ్య సతీమణి ముస్త్యాల సులోచన(52) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మద్దూర్ మండల జడ్పీటీసీ,జడ్పి ఫ్లోర్ లీడర్ గిరి కొండల్ రెడ్డి లు మంగళవారం కార్యకర్తలతో కలిసి వేర్వేరుగా కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని సులోచన మృతి పట్ల తమ సానుభూతిని వ్యక్తం చేశారు.పరామర్శించిన వారిలో చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంజె మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, చేర్యాల మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం,ముస్త్యాల యాదగిరి, మాజీ ఎంపీటీసీ పల్లె కనకయ్య,మద్దూరు మండల అధ్యక్షుడు మ్యాక మల్లేశం, కొమురవెల్లి మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, గద్దల మహేందర్, ఆరుట్ల వినీత్, మహమ్మద్ కలీం పాషా, సుద్దాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**అలంపూర్, ఆగస్టు 19(అక్షర రేఖ) :** అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి జికే ఈదన్న ప్రభుత్వాన్ని కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మండల కేంద్రంలోని కెవిపిఎస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలో రైతులు పెద్ద మొత్తంలో మొక్కజొన్న కంది పత్తి ఉల్లి మినుములు పండుమిరప తదితర పంటలను రైతులు సాగు చేశారని తెలిపారు. గత 13 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నీటిలో మునిగి పోయాయని, దీంతో రైతుల చేతికి పంట వచ్చే అవకాశం లేదన్నారు. ఇప్పటికే ఎకరాకు రూ.50 వేల పెట్టుబడి రూపంలో ఖర్చు చేశారని గుర్తు చేశారు.కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా తయారైందని వాపోయారు. కౌలు రైతులను గుర్తించి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వ్యవసాయ అధికారులచే పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపించి నష్టపోయిన పంటలను గుర్తించి రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారంగా అందించి రైతులకు అండగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల వ్యాప్తంగా అధిక వర్షాలతో మట్టి మిద్దెలలో నివసించే వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని, తక్షణ సహాయం కింద గుర్తించిన వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని పేర్కొన్నారు. ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా అధికారులు స్పందించి మట్టి మిద్దెలు ఇల్లు లేని వారిని గుర్తించి తక్షణమే గృహలక్ష్మి పథకం కింద ఇందిరమ్మ ఇళ్లు



మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో సరైన రోడ్డు సౌకర్యం లేక ఇళ్ళ ముందు వర్షపు నీరు నిలచి ఈగలు దోమలతో అంటు రోగాలు ప్రబలుతున్నాయని, గ్రామపంచాయతీ అధికారులు స్పందించి శానిటైజేషన్ చేయాలని అన్నారు. యుద్ధ ప్రతిపాదికన అన్ని గ్రామాలలో అంతర్గత రోడ్లు నిర్మించాలని, వర్షపు నీటిని బయటికి పంపేందుకు డ్రైనేజీ కాలువలను నిర్మించాలని ,సరైన విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయక పోవడంతో చీకటి పడితే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని భయం భయంతో వృద్ధులు మహిళలు చిన్నపిల్లలు చీకట్లో అవస్థలు పడుతున్నారని తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ వల్ల కలుషిత నీరు సరఫర అవుతోందని, లీకేజ్ అయినా పైపులైన్లు సరిచేసి స్వచ్ఛమైన నీటిని అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు, మండల కమిటీ సభ్యులు బి.నరసింహులు, అల్లంపూర్ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కే.వెంకటస్వామి శాఖ సభ్యులు అయ్యప్ప పాల్గొన్నారు.

## కొమ్ముని బాయి కి బీటి రోడ్ వేయాల్సిందే సిపిఎం పార్టీ డిమాండ్

**యాచారం అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 19 .8.2025** రోజున రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నంది వనపర్తి పరిధిలో కొమ్ముని బాయి (బర్ల శివయ్య నగర్) గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు గ్రామపంచాయతీ ముందు ధర్నా. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పెరమండ్ల అంజయ్య మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామానికి ఉన్న మట్టి రోడ్డు బురద చిత్తడి చిత్తడిగా మారి ప్రజలు రైతులు విద్యార్థులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం పై ఆ గ్రామాన్ని సందర్శించడం తెలిసిన సంగతి. వర్షాలు పడుతూనే ఉన్నాయి బురద ఇంకా ఎక్కువైంది 2 రోజులైనా అధికారులు పట్టించుకోకపోవడం వలన ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి గ్రామపంచాయతీ ముందు రెండు గంటల పాటు ధర్నా చేయడం జరిగింది. స్పందించి గ్రామ స్పెషల్ ఆఫీసర్ గ్రామపంచాయతీ శ్రీనివాస్ గారు మాతో ఫోన్లో మాట్లాడి ప్రస్తుతం బురద లేకుండా వెంటనే రేపటి వరకు మొరం పోయిస్తానని చెప్పారు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గారి ద్వారా ధర్నా సందర్భంగా కూడా చెప్పడం జరిగింది. ధర్నా సందర్భంగా స్పందించి రోడ్డుకు మరో పోయటం ప్రస్తుతం మంచి పరిణామమే రేపటిలోగా రోడ్డుపై మొరం పోయకపోతే ఎంపీడీవో ఆఫీసు ముందు భారీ ఎత్తున ధర్నా ఉంటుందని చెప్పడం జరిగింది. మొగుళ్ళ పంపు గ్రామము నుండి కొమ్ముని బాయి గ్రామం మీదుగా బొల్లిగుట్ట తండా వరకు ఉన్న రోడ్డు 3 కిలోమీటర్లు ఉంది. ఈ రోడ్డు మొగుల్లో పంపు కొమ్ముని బాయి నీళ్ల పోచమ్మ బొల్లిగుట్ట తండా గ్రామాల రైతులకు ప్రజలకు అందరికీ అనుకూలంగా ఉంది.




ఈ రోడ్డు వేస్తే యాచారం రావడానికి నాలుగు కిలోమీటర్లు తగ్గుతుంది. ఈ రోడ్డుకి కిలోమీటర్ వరకు కంకర కూడా వేసి ఉంది. కాబట్టి స్థానిక ఎమ్మెల్యే గారు స్పందించి నిధులు మంజూరు చేసి డిటి రోడ్డు వేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుచున్నాం. పెన్షన్ల కోసం వృద్ధులు వికలాంగులు మూడు కిలోమీటర్స్ రావాలి అంటే ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి గ్రామానికి పోయి టెన్షన్స్ ఇవ్వాలి అంటే పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ గారు అంగీకరించారు అతనికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. రేషన్ బియ్యం తేవడానికి కూడా చాలా ఇబ్బంది ఏర్పడుతుంది కాబట్టి బియ్యం కూడా అక్కడే ఇవ్వాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏం జంగయ్య. గ్రామస్తులు. శ్రీరాములు. సత్యం. శ్రీశైలం. సత్యనారాయణ. శ్రీశైలం. జంగయ్య. పెద్దలు. అయిలయ్య. యాదగిరి. శాంతి. హైమావతి. మంజుల. నీలమ్మ. పద్మమ్మ. సుశీల. పార్వతమ్మ. అలివేలు. మంజుల. యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

## యూరియా పై యుద్ధభేరి

పార్లమెంట్ వద్ద నిరసన గళమెత్తిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, ఇతర సభ్యులు

స్వయంగా హాజరై మద్దతు తెలిపిన కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా

నినాదాలతో హోరెత్తించిన రామసహాయం



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 19** ఢిల్లీ కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరితో తెలంగాణకు యూరియా కేటాయింపులో తీవ్ర అన్యాయం జరుగుతోందని.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ ఆవరణలో నిరసన గళమెత్తారు. తెలంగాణకు చెందిన ఇతర కాంగ్రెస్ ఎంపీలతో కలిసి "మా రాష్ట్రానికి యూరియా నిల్వలు కేటాయించండి.. మా రైతుల ఇబ్బందులు తీర్చండి.." అంటూ నినాదాలతో హోరెత్తించారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హాజరై.. వీరి నిరసనకు మద్దతు తెలిపారు. కేంద్రం గతంలో ఇచ్చిన హామీ మేరకు..ఇంకా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈసీ తీరుపై కూడా..: ఓటర్ల జాబితాలో అవకతవకలు, ఓట్ల చోరీ అంశాలను ప్రస్తావిస్తూ.. పార్లమెంట్ ఆవరణలో ఎంపీల నిరసన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ప్లకార్డులు చేతబట్టి పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల ధర్నా




**యాచారం అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 19** .8. 2025 ఈరోజు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా. రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించి వారి సమస్యలపైన ఆసుపత్రి ముందు అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య గారు సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు జులై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలి. ఆగస్టు నెల పారితోషకాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్టు 18000 వేలు 2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా ఆనాటి ఉన్నత అధికారులు ఆశ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చలు ఇచ్చిన కొన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాం. గత ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో ఆశా వర్కర్లకు వేతనాలు పెంపుతానని. ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయలేని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తి చేశాం. సమస్యల పరిష్కారం కోసం కోరి వద్ద జరిగిన ధర్నాల సందర్భంగా రాష్ట్ర ఉన్నత అధికారులు అధికారుల రూ. 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తానని. మట్టి ఖర్చులు 50 వేలు ఇస్తానని. రిటైర్మెంట్ బెనిఫిట్స్. సెలవులు ఇస్తామని. టార్గెట్స్ రద్దు చేస్తామని. ప్రమోషన్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు వెంటనే ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి. లేనిపక్షంలో ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ యాచారం మండల నాయకురాలు శోభ. రాణి. సుశీల. నరసమ్మ. లలిత. స్వాతి. పద్మ. ఎల్లమ్మ. బాలమణి. సైదమ్మ. నాగమణి. లక్ష్మి. గరీషా. రమాదేవి. గోవిందమ్మ. లలిత. అస్మిత బేగం. వై దేవి. అలివేలు. నరసమ్మ. బాలమ్మ. పద్మ జులా రమాదేవి. అంజమ్మ. తదితరులు పాల్గొన్నారు

## ఐటి లో డాక్టరేట్ పొందిన దిలీప్ రెడ్డి



ఉస్మానియా విశ్వవిద్యాలయం, డిపార్ట్మెంట్ అఫ్ ఐటి లో వైర్లెస్ సెన్సార్ నెట్వర్క్స్ పనితీరును మెరుగుపరచడం అనే అంశం మీద ప్రొఫెసర్ డా. వి బి నరసింహ గారి పర్యవేక్షణలో దిలీప్ రెడ్డి చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ 84 వ స్నాతకోత్సవంలో భాగంగా ఇస్రో చైర్మన్ డా.నారాయణన్ గారు దిలీప్ రెడ్డి కి పీహెచ్డీ పట్టాని అందజేసి అభినందించారు. చిన్ననాటి నుండి చదువులో ముందు ఉండే దిలీప్, డిగ్రీ వరకు తన స్వస్థలం సిద్ధిపేట పట్టణంలోనే పూర్తి చేసి 2012 లో ఎంసిఏ చదువుకోసం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో ప్రవేశించారు. నాడు తెరాస పార్టీ విద్యార్థి నేతగా ఉస్మానియా వేదికగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. నేడు బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధిగా టీవీ చర్చ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. నేటి కంప్యూటర్ యుగంలో ఎంతగానో డిమాండ్ ఉన్న ఐటి విభాగంలో దిలీప్ రెడ్డి డాక్టరేట్ పట్టా పొందడం పట్ల తన తోటి తెలంగాణ ఉద్యమకారులు, స్నేహితులు, బంధువులు, పలువురు రాజకీయ ప్రముఖులు అభినందనలు తెలియజేసారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ లో నిరసనలకు హాజరై మద్దతు తెలిపిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 19** గ్రామీణ బ్యాంకులను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, ప్రైవేటీకరణ ఆపేయాలని.. అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కొనసాగిన నిరసన కార్యక్రమానికి..ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం హాజరై.. మద్దతు ప్రకటించారు. అండగా ఉంటామన్నారు. రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో.. ఈడబ్ల్యూఎస్ కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో కొనసాగుతున్న 36 గంటల నిరసన దీక్షకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై.. సంఘీభావం ప్రకటించారు. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు.

# తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ కు ఘనంగా సన్మానం




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 19** తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 186వ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ డే సందర్భంగా తల్లాడ మండలంలో గల ఫోటోగ్రాఫర్స్ కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మరియు ,డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావు , జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో గల ఫోటోగ్రాఫర్స్ అందరికీ 186వ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయుచున్నాను అన్నారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ మరియు ,గుమ్మ నరేష్, గురిజాల నారాయణరావు, ఓంకార్ ,ఎస్ కే ఆసిఫ్, శీలం కరుణాకర్ రెడ్డి, కాసర్ల నరేష్, గోపిశెట్టి నరేష్ ,మొదలగు వారికి శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు శీలం వెంకట్ రెడ్డి ,కటికి వెంకటేశ్వరరావు, యాచవరపు వెంకటరెడ్డి, నున్న తిరుమలరావు, తోట మురళి వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, మొదలగు వారు పాల్గొని ఫోటోగ్రాఫర్స్ కు శుభాకాంక్షలు తెలియజేసినారు.

## గడిచిన 48 గంటల్లో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసాయి

:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సింగూర్ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మెదక్ జిల్లా ఆరెంజ్ అలర్ట్ లో ఉంది

లో లైన్ రోడ్లు, కల్వర్టులు , కాజ్ వే లు వరద ప్రవాహ ఉధృతి ఉన్నందున భద్రత కట్టుదిట్టం చేశాం.

ప్రజలు దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి

సింగూర్ ప్రాజెక్టు నీటి నీటిమట్టం క్రమీపి పెరుగుతుంది

43 వేల క్యూసెక్కుల నీటిని సింగూర్ నుంచి విడుదల చేయడం జరిగింది

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 19(అక్షర రేఖా న్యూస్):** మంగళవారం కౌడిపల్లి మండలం తునికి గ్రామంలో వర్షానికి కూలిన ఇంటిని పరిశీలించి అనంతరం ఊర చెరువు అలుగును నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి సంబంధిత తాసిల్దార్ తో కలిసికలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్యపడవద్దు ప్రభుత్వ యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని తెలిపారు. పురాతన ఇండ్లలో నివసించే వారిని ముందే గుర్తించడం జరిగిందని ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటూ వారికి పునరావాసం కల్పించడం జరిగింది అన్నారు.. ఊర చెరువు ను పరిశీలిస్తూ అధికారులకు పలు సూచన చేశారు. సింగూర్ నీటి ప్రవాహ ఉధృతి పెరుగుతుందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, సింగూర్ నీటి మట్టం పెరుగుతుందని సింగూరు ప్రాజెక్టు నుండి 43 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మెదక్ జిల్లాకు నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనం...



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 19(అక్షర రేఖా న్యూస్):** నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం మెదక్ జిల్లాకు నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయములో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపిఎస్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.... ప్రస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని. అత్యాధునిక పరికరాల తో రూపోందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని మెదక్ జిల్లా పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో పాటు మరో 14 రకాల ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన అధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యాక్రమం లో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ గారు మరియు ఏఆర్ డియస్పి శ్రీ రంగా నాథ్ గారు మరియు ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ గారు మరియు ఆర్ఐ లు శ్రీరామ కృష్ణ గారు మరియు శ్రీ. శైలందర్ గారు మరియు ఫింగర్ ప్రింట్ సీఎచ్. మహేష్ గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 24,25 న బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

తల సేమియా బాధితులకు ఆసరాగా రక్తదాన శిబిరం

దేశవ్యాప్తంగా లక్ష యూనిట్ల సేకరణ కు శిబిరాల ఏర్పాటు

విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి అరుణ




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 19** తల సేమియా బాధితులకు అండగా నిలిచేందుకు తమ వంతు కర్తవ్యంగా ఈనెల 24, 25న ఖమ్మంలో బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు రాజయోగిని బ్రహ్మకుమారి అధిపతి ఖమ్మం ఇన్చార్జి బి. కె. అరుణ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి అరుణ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని, లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆపదలో ఉన్న బాధితులకు వినియోగించేలా మానవ సేవయే మాధవ సేవగా భావించి, తమ వంతు కర్తవ్యం గా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మంలోని కస్బా బజార్ రామాలయం టెంపుల్, కె ఎల్ ఎమ్ షోరూం సమీపంలో ఉన్న బ్రహ్మకుమారి సంస్థ కార్యాలయంలో ఈనెల 24, 25న మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సేకరించిన రక్తాన్ని తల సేమియా బాధితులకు, అదేవిధంగా ఆపదలో ఉన్న పేషెంట్లకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదానం చేసే దాతలకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందించటం జరుగుతుందన్నారు. మానవత దృక్పథంతో చేసే ఈ సామాజిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసే విధంగా రక్తాన్ని దానం విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి గీత, బ్రహ్మకుమారి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కొట్టుకుపోయిన రోడ్డును వెంటనే నిర్మించాలి





బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్లి

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 19(అక్షర రేఖా న్యూస్):** శివ్వంపేట మండలంలోని గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చుట్టుపక్కల ప్రాంతాలలోని చెరువులు, కుంటలు నిండడంతో పాంబండ, పోతులబోగూడ ప్రధాన రహదారి మధ్యలో కల్వర్టు వద్ద రోడ్డు కొట్టుకుపోవడం జరిగింది. ఈ విషయమై ఈరోజు భారతీయ జనతాపార్టీ శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల గార్ల ఆధ్వర్యంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధ మల్లేష్ గౌడ్ గారు ఈ కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలించడం జరిగింది. అనంతరం మల్లేష్ గౌడ్ గారు మాట్లాడుతూ.. గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాంబండ వెల్దుర్తి రోడ్డు కల్వర్టుతో పాటు రోడ్డు పూర్తిగా తెగిపోయి భారీ గండి ఏర్పడిందని, ఈ రోడ్డుకు నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు కేంద్ర ప్రభుత్వం నుండి ఇచ్చారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మరియు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ఆ స్థలంలో మూడు చెరువుల నీళ్లు వస్తాయని గమనించకుండా ఆ స్థలంలో వంతెన కట్టకుండా కల్వర్టును నిర్మించడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, కాంట్రాక్టర్లు ఈ విషయాన్ని గమనించి ఇక్కడ వంతెనను ఏర్పాటు చేయాలని తెలియజేశారు. జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణానికి శివ్వంపేట మండల ప్రజల సౌకర్యం కోసం వేసిన రోడ్డు కల్వర్టుతో పాటు రోడ్డు పూర్తిగా తెగిపోయి భారీ గండి ఏర్పడింది. తెగిపోయిన వెల్దుర్తి, పోతులబోగూడ డబుల్ రోడ్డును పరిశీలించడం జరిగిందని, అధికారులతో రోడ్డు పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు గారు, జిల్లా కార్యదర్శి ఎరుకల బిక్షపతి, పాంబండ గ్రామ అధ్యక్షులు దుబ్బ శేఖర్, మాజీ సర్పంచ్ గోప్యా నాయక్, భాస్కర్, మల్లేష్ యాదవ్, సుధాకర్, వెంకటేష్, రత్నాకర్, నాగరాజు, విట్టల్ నాయక్, నవీన్, భాను ప్రకాష్, సుమన్, వంశీ, రాంసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.లి

## ప్రజలకు తక్షణ సహాయ చర్యలు చేపట్టాలి



జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**అలంపూర్, ఆగస్టు 19 (అక్షర రేఖ) :** భారీ వర్షాల కారణంగా వాగులో నీటి ప్రవాహం తీవ్రమైందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సూచించారు.మంగళవారం మనోపాడ్ మండలంలోని నారాయణపురం గ్రామంలో రైల్వే అండర్ పాస్ వద్ద నిలిచిన నీటిని పరిశీలించారు. ఈ సందర్భంలో అండర్ పాస్ దాటడం ప్రమాదకరంగా ఉంటుందని పేర్కొంటూ, అక్కడి నీటిమట్టాన్ని తగ్గించేందుకు మోటార్ పరికరాలు ఉపయోగించి నీటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు సురక్షితంగా గ్రామానికి చేరుకునేందుకు డైవర్షన్ రోడ్డు ఏర్పాట్లు చేసి,ఇతర మార్గం ద్వారా రాకపోకలు సులభం చేయాలని సూచించారు. అండర్‌పాస్ వద్ద పోలీసు, రెవెన్యూ సిబ్బంది ప్రమాదాల సంభవించకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. శాశ్వత పరిష్కారాన్ని త్వరలోనే అమలు చేస్తామని అన్నారు.ప్రజలు భారీ వర్షాల వల్ల ప్రమాదాల సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే అధికారుల సహకారం పొందాలని కలెక్టర్ సూచించారు.ప్రజల భద్రత కోసం జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ జోషి, ఎస్.ఐ చంద్రకాంత్, అధికారులు పాల్గొన్నారు. ఎర్రవల్లి మండలం ధర్మవరం గ్రామంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## విద్యోదయ విద్యాసంస్థలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు




**జమ్మికుంట, ఆగస్టు 19, అక్షర రేఖ :** జమ్మికుంట పట్టణంలో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన సందర్భంగా విద్యోదయ విద్యాసంస్థలో మంగళవారం శ్రీ కృష్ణాష్టమి సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. విద్యోదయ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ యేబూషి ఆర్యన్ కౌశిక్ మరియు అకాడమిక్ డైరెక్టర్ యేబూషి మహాలక్ష్మి సమక్షంలో జరిగింది. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ యేబూషి ఆర్యన్ కౌశిక్ శ్రీ కృష్ణాష్టమి పండుగను ఉద్దేశించి మాట్లాడుతూ, కృష్ణాష్టమి రోజున ఊయలలో కృష్ణుడి ప్రతిమను ఉంచి కనులపండుగగా జన్మదిన వేడుకలు నిర్వహిస్తారు. తమ చిన్నారులను కృష్ణుడు, గోపికల వేషధారణలతో అందంగా అలంకరిస్తారు. కృష్ణుడి ప్రతిమకు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ముగింపు ఘట్టంగా నిర్వహిస్తారు అని వివరించారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ వేశదారణలో వచ్చిన విద్యార్థులను అభినందించారు. మన దేశ సంస్కృతిని చాటే ఈ పండుగను జరుపుకోవడాన్ని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మేనేజింగ్ డైరెక్టర్ యేబూషి ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ యేబూషి మహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేశారు.

## నీటిని వృధా చేయకండి

మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్




**జమ్మికుంట, ఆగస్టు 19, అక్షర రేఖ :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు నీటిని వృధా చేయకుండా వాటిని నిల్వ చేసుకోవాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిషన్ భగీరథ నీళు వచ్చేటప్పుడు తమకు అవసరమైన నీటిని నిల్వ చేసుకోవాలని, నీటిని వృధా చేయకుండా వాటికి క్యాప్ లు బిగించాలని తెలిపారు. మిషన్ భగీరథ నీరు అధిక స్పీడ్ తో వస్తాయని, అదే మాదిరిగా ఆఫ్ చేసినప్పుడు రివర్స్ లో కూడా ప్రజలు వాటర్ లో వేసిన, ఇంటి ముందు డ్రైనేజ్ లో వేసిన పైప్ నుండి నీటిని వెనక్కి తీసుకొని, పైప్ లోనే స్టోర్ చేసుకుంటాయని, నీటిని మళ్ళీ విడుదల చేసినప్పుడు తిరిగి అదే పైపు నుండి నీరు వచ్చి దానిని సేవించిన వారికి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు గమనించి పైపులకు డమ్మీలు బిగించుకోగలరని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మీ ఇంటి చుట్టూ పరిసరాలలో కొబ్బరి బొండాలు, టైర్లు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండి, దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని, వారంలో రెండు రోజులు డ్రై డే నిర్వహించాలని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు ఎల్లప్పుడూ ఆరోగ్యంతో ఉండాలని, పరిసరాలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మంజీరా నది నీటి ప్రవాహాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

భారీ వర్షాలు దృష్ట

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 19(అక్షర రేఖా న్యూస్):** మంజీరా నది ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పి. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఘనాపూర్ అనకట్ట ప్రాంతాన్ని సందర్శించారు. అదేవిధంగా వన దుర్గ మాత ఆలయ ముందు ప్రవహిస్తున్న మంజీరా నీటి ఉదృతిని పరశీలించారు. ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల మరియు సింగూర్ గేట్లు ఎత్తడం వలన నీటి ప్రవాహం కొనసాగుతున్న దృష్ట మంజీరా యొక్క నీటి ప్రవాహం ఉదృతంగా ఉంటుంది కావున నది యొక్క ప్రవాహాన్ని చూడడానికి, నదిలో దిగడం గాని నది వద్ద సెల్ఫీలు, ఫోటోలు తీసుకోవడం చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున నది వద్దకు వెళ్ళకూడదు అని ప్రజలను హేచారించాలని అక్కడ ఉన్న సిబ్బందితో అన్నారు. ప్రజలు నీటి ఉధృతిని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి గాని చేపలు పట్టడానికి గాని నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. అదేవిధంగా పేరూరు ఎల్లాపూర్ బ్రిడ్జ్ ను కూడా జిల్లా ఎస్పీ గారు పరిశీలిచారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## భారీ వర్షాలు వరదల కారణంగా

కోతకు గురి అయిన నీటి కాలువ యుద్ధ ప్రాతి పతికిన

తాత్కాలి మరమ్మత్తులు చేపట్టినము: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఆగస్టు 19(అక్షర రేఖా న్యూస్):** మంగళవారం శివంపేట మండలం శివంపేట్ మండలం నుండి ఉసిరిక పల్లి వెళ్లే దారిలో వర్షాల వల్ల రోడ్డు డ్యామేజ్ అయిన దానిని ఆర్ అండ్ బి అధికారులతో పరిశీలించిన అనంతరం గుండ్లపల్లి పొలాల్లోకి నీటి కాల్వ తెగిపోయిన దాన్ని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ, అధికారులను క్షేత్రస్థాయిలో ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. అప్రమత్తతే సంపూర్ణ రక్ష అనే నినాదంతో ప్రజలందరూ అధికారులకు సహకరించాలన్నారు. పొంగుతున్న వాగులు చెరువుల వద్దకు వెళ్లి ప్రమాదాల గురి కావద్దని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటికి తిరగవద్దని సూచించారు. గండ్లపల్లి పొలాల్లో నీటి కాలువ గండిని పరిశీలిస్తూ తాత్కాలిక మరమ్మతులపై దృష్టి పెట్టామని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి రైతుల పొలాలకు వరద నీటి వలన ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. దెబ్బతిన్న నష్టాన్ని అంచనా వేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వన మహోత్సవం నిర్దేశిత లక్ష్యాన్ని నెలాఖరులోగా పూర్తి చేయాలి...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇందిరా గిరి జల వికాసం అమలు వేగవంతం చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల గ్రౌండింగ్ పూర్తి చేయాలి

వనమహోత్సవం, సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ కార్యాలయాల రూఫ్ లపై సోలార్ ప్యానెళ్లు, పారిశుద్ధ్యం,

ఇందిరా గిరి జల వికాసం, జల్ జీవన్ మిషన్, ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 19** వనమహోత్సవం క్రింద ఈ సంవత్సరం వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను నెలాఖరుకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి వనమహోత్సవం, సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ కార్యాలయాల రూఫ్ లపై సోలార్ ప్యానెళ్లు, పారిశుద్ధ్యం, ఇందిరా గిరి జల వికాసం, జల్ జీవన్ మిషన్, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు, ఎంపిడివో లు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీవో లతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాకు ఈ సంవత్సరం వనమహోత్సవం క్రింద 35.32 లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా ఉండగా, ఇప్పటి వరకు 25.71 లక్షల మొక్కలు నాటామన్నారు. శాఖల వారిగా నిర్దేశించిన లక్ష్యాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో మొక్కల పచ్చదనంతో స్పష్టమైన మార్పు రావాలన్నారు. నగరం, పట్టణాల్లో మీడియన్స్ పచ్చదనం తో తీర్చిదిద్దాలన్నారు. గ్రామాల ప్రారంభం వద్ద గ్రామం పేరు, వనమహోత్సవం-2025 బోర్డులు ప్రదర్శించి, గ్రామాల్లో ప్రవేశం వద్ద పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉండేలా చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 75 డెంగ్యూ కేసులు నమోదు కాగా, 52 కేసులు కోలుకున్నాయని, 23 కేసులు యాక్టివ్ గా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పాజిటివ్ కేసులు వచ్చిన ఇళ్ళు, పరిసర 60 ఇండ్లలో ఫీవర్ సర్వే, యాంటీ లార్వా చర్యలు చేపట్టాలన్నారు. లక్షణాలున్న వారికి వెంటనే పరీక్షలు చేయాలన్నారు. ఎంపీవో లు క్షేత్ర పర్యటనలు చేసి, పారిశుద్ధ్య చర్యలను పర్యవేక్షణ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు. జిల్లాలో 16 వేల 474 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, ఇప్పటి వరకు 12 వేల 574 ఇండ్ల తెలిపారు. మిగులు ఇండ్ల మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. పురోగతి లో వెనుకబడ్డ మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయ భవనాలపై సోలార్ ప్యానెల్ ల ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టిందని కలెక్టర్ అన్నారు. సోలార్ ప్యానెల్ ల ఏర్పాటుకు ఇప్పటి వరకు ఇంకనూ ప్రభుత్వ కార్యాలయాల వివరాలు



సమర్పించని శాఖల అధికారులు, నిర్దేశిత నమూనా లో వివరాలు రెండు రోజుల్లోగా సమర్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జీరో పవర్ బిల్లుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఇ శేఖర్ రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, భద్రాచలం ఐటిడిఎ ఏపీవో డేవిడ్, ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీవో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలపై ప్రాణాంతకంగా మారిన కేబుల్ వైర్లను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 19** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. విద్యుత్ స్తంభాలపై ప్రాణాంతకంగా మారిన కేబుల్ వైర్లను వెను వెంటనే యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రవ్యాప్తంగా తొలగించాలని ఉన్నతాధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం. హైదరాబాద్ మహానగరంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశించారు. సాగునీరు సమృద్ధిగా అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో వివిధ ఎత్తిపోతల పథకాల కింద విద్యుత్ సరఫరా, వినియోగం పై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, జెన్కోసిఎండి హరీష్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

ఉపాధ్యాయులకు శాపంగా మారిన సిపిఎస్




**తరిగొప్పుల (అక్షర రేఖ) ఆగస్టు:19** తరిగొప్పుల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షుడు బి. సంతోష్ కుమార్ ఆద్వర్యంలో సెప్టెంబర్ 1, 2024 తర్వాత అమలు చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు పరచాలని సెప్టెంబర్ 1 వ తారీఖున హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద పి ఆర్ టీ యు ఎస్ సంఘ ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నా కార్యక్రమ పోస్టర్ ను తరిగొప్పుల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల శాఖ అధ్యక్షులు బి. సంతోష్ కుమార్ మరియు ప్రధాన కార్యదర్శి టీ. శ్రీధర్ రెడ్డి,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురలు బి. రవీందర్ మరియు మండల శాఖ, జిల్లా శాఖ, రాష్ట్ర శాఖ బాధ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. మండల శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో సిపిఎస్ ను రద్దు చేస్తామని చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని, పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఇచ్చే భిక్ష కాదని, అది ఉద్యోగి ప్రాథమిక హక్కు అని 1982 లో సుప్రీంకోర్టు తెలిపినది అని తెలియజేసినారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టే మహా ధర్నాలో ప్రతి సిపిఎస్ఇది ఉపాధ్యాయుడు తమ బాధ్యతగా పాల్గొని చేయవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె. లక్ష్మీనారాయణ,, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు. లిల్లీ మేరీ మండల శాఖ బాధ్యులు సంపత్ కుమార్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**అలంపూర్, ఆగస్టు 19(అక్షర రేఖ) :** అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి జికే ఈదన్న ప్రభుత్వాన్ని కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మండల కేంద్రంలోని కెవిపిఎస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలో రైతులు పెద్ద మొత్తంలో మొక్కజొన్న కంది పత్తి ఉల్లి మినుములు పండుమిరప తదితర పంటలను రైతులు సాగు చేశారని తెలిపారు. గత 13 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నీటిలో మునిగి పోయాయని, దీంతో రైతుల చేతికి పంట వచ్చే అవకాశం లేదన్నారు. ఇప్పటికే ఎకరాకు రూ.50 వేల పెట్టుబడి రూపంలో ఖర్చు చేశారని గుర్తు చేశారు.కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా తయారైందని వాపోయారు. కౌలు రైతులను గుర్తించి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వ్యవసాయ అధికారులచే పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపించి నష్టపోయిన పంటలను గుర్తించి రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారంగా అందించి రైతులకు అండగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల వ్యాప్తంగా అధిక వర్షాలతో మట్టి మిద్దెలలో నివసించే వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని, తక్షణ సహాయం కింద గుర్తించిన వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని పేర్కొన్నారు. ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా అధికారులు స్పందించి మట్టి మిద్దెలు ఇల్లు లేని వారిని గుర్తించి తక్షణమే గృహలక్ష్మి పథకం కింద ఇందిరమ్మ ఇళ్లు



మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో సరైన రోడ్డు సౌకర్యం లేక ఇళ్ళ ముందు వర్షపు నీరు నిలచి ఈగలు దోమలతో అంటు రోగాలు ప్రబలుతున్నాయని, గ్రామపంచాయతీ అధికారులు స్పందించి శానిటైజేషన్ చేయాలని అన్నారు. యుద్ధ ప్రతిపాదికన అన్ని గ్రామాలలో అంతర్గత రోడ్లు నిర్మించాలని, వర్షపు నీటిని బయటికి పంపేందుకు డ్రైనేజీ కాలువలను నిర్మించాలని ,సరైన విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయక పోవడంతో చీకటి పడితే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని భయం భయంతో వృద్ధులు మహిళలు చిన్నపిల్లలు చీకట్లో అవస్థలు పడుతున్నారని తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ వల్ల కలుషిత నీరు సరఫర అవుతోందని, లీకేజ్ అయినా పైపులైన్లు సరిచేసి స్వచ్ఛమైన నీటిని అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు, మండల కమిటీ సభ్యులు బి.నరసింహులు, అల్లంపూర్ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కే.వెంకటస్వామి శాఖ సభ్యులు అయ్యప్ప పాల్గొన్నారు.

## జల దిగ్బంధంలోనే ఏడుపాయల ఆలయం



ఉమ్మడి జిల్లాలో పారుతున్న వాగులు, వంకలు

మత్తళ్లు దుంకుతున్న చెరువులు, చెక్‌డ్యామ్‌లు

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్ ఆగష్టు 19 అక్షర రేఖ న్యూస్** ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా జలవనరులన్నీ పొంగిపొర్లుతున్నాయి. గత వారం రోజుల నుండి కురిసిన వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదతో మంజీరా నది పరవళ్లు తొక్కుతున్నది. ఈ నదిపై ఉన్న ప్రాజెక్టులు నిండుకుండలను తలపిస్తున్నాయి. వరద ప్రవాహానికి సింగూరు ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో వనదుర్గా (ఘనపుర్) ప్రాజెక్టు, మంజీరా ప్రాజెక్టులు ఉరకలు వేస్తున్నాయి. ఆయా ప్రాజెక్టుల వద్ద పర్యాటకులు సందడి చేస్తున్నారు. చెరువులు, కుంటల వద్ద సందర్శకులు కేరింతలు కొడుతున్నారు. జల వనదుర్గా భవానీ అమ్మవారి ఆలయం వారం రోజులుగా జలదిగ్బంధంలో చిక్కుకున్నది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సైతం రాజగోపురంలోనే దర్శనం చేసుకుని పూజలు





నిర్వహిస్తున్నారు. సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి ప్రవాహం వనదురా ప్రాజెక్ట్ (ఘనపూర్ ఆనకట్ట పైగా) నిజాంసాగర్ వైపు పరుగులు తీసింది. అమ్మవారి ఆలయం ఎదుట గల బ్రిడ్జి వరద నీటితో పర్యాటక కళను సంతరించుకున్నది. భక్తులు నదీ ప్రవాహం వైపునకు వెళ్లకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

## గ్రామ పంచాయితీ నందు ఉచిత వైద్య సేవలు




క్యాంప్ పెట్టిన నర్మేట్ట పీ హెచ్ సీ డాక్టర్లు

**తరిగొప్పుల (అక్షర రేఖ) ఆగస్టు:19** మండలంలోని అక్కరాజుపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ మేరకు నర్మేట్ట పి హెచ్ సి ఆధ్వర్యంలో గ్రామస్థులకు ఎంతో ఉపయోగకరంగా అరోగ్య సమస్యలను పరీక్షించి అవసరమైన వారికి మందులు పంపిణీ




చేయడంతో వారిక మంచి స్పందన లభించింది. గ్రామంలోషుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేసి, రోగనిర్ధారణ చేసినట్లు, గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఉచిత అందుబాటులో ఉంటాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి రత్న, ఏ ఎన్ ఎం అనిత, ఆశ వర్కర్స్ కల్పన, స్వప్న, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు ఆర్థిక సహాయం

తెలంగాణ




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 19** మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు, తీవ్ర ప్రమాదాలకు గురైన, దీర్ఘకాలికంగా అనారోగ్యం బారిన పడిన వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఆర్థిక సహాయం కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఈ నిర్ణయం తీసుకుంది. కొందరికి రూ.లక్ష చొప్పున పరిహారం, మరికొన్ని కుటుంబాలకు ప్రతినెలా రూ. 3వేల పింఛన్ ఐదు సంవత్సరాల పాటు అందించనున్నారు.

## ఇన్స్పైర్ ఇగ్నైట్ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తుకి పూలదారి వంటిది ఎమ్మెల్యే జారె




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 19** అశ్వారావుపేట నియోజకవర్గంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఇన్స్పైర్ ఇగ్నైట్ కార్యక్రమం మంగళవారం విజయవంతంగా జరిగింది దమ్మపేట మండలంలోని అంకంపాలెం గిరిజన బాలికల జూనియర్ డిగ్రీ ఆశ్రమ కళాశాలల విద్యార్థినులకు ఏహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాల అంకంపాలెం మరియు ఏహెచ్ఎస్ చీపురుగూడెం బాలుర ఆశ్రమ పాఠశాలల్లో మూడుచోట్ల ఈ కార్యక్రమం గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవతో నిర్వహించడం జరిగింది హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా వచ్చిన మోటివేషన్ స్పీకర్లు విద్యార్థులకు విలువైన మార్గదర్శకాలను అందించారు చదువులలో ఉత్తమ ఫలితాలు రాబట్టటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు సమయాన్ని సద్వినియోగం చేసుకోవటం జీవితలక్ష్యసాధనలో పట్టుదల జీవితంలో ఆత్మవిశ్వాసం ప్రాధాన్యతల గురించి చక్కగా వివరించారు విద్యార్థులు పెద్ద కలలు కనాలి వాటిని సాధించేందుకు కష్టపడి ముందుకు సాగాలని స్పష్టమైన సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూఓ చంద్రమోహన్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఇలాంటి స్ఫూర్తిదాయక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు ఐటీడీఏ పరిధిలో విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా ఇన్స్పైర్ ఇగ్నైట్ ఫౌండర్ శ్రీ కే. లక్ష్మారెడ్డి చేపట్టిన ఈ గొప్ప కార్యక్రమం ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పెద్ద పెద్ద కలలు కనండి వాటిని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని సూచించారు పట్టుదలతో చదివితే గ్రామీణ ప్రాంతం నుండి కూడా ఉన్నత స్థానాలు చేరుకోవచ్చుని భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందనే చక్కని సందేశం అందించారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్ సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి ఆయా పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జోగులాంబ దేవిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**అలంపూర్, ఆగస్టు 19 (అక్షర రేఖ) :** శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను మంగళవారం జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదాన్ని అందజేసి కలెక్టర్ దంపతులకు ఆశీర్వాదాలు అందించారు. అనంతరం జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో అలంపూర్ తహసిల్దార్ మంజుల, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ని

కలిసిన సిరికొండ మండలం చిమన్ పల్లి గ్రామం ప్రజలు



**అక్షర రేఖ న్యూస్( ఆగష్టు 19 నిజామాబాద్ ప్రతినిధి)** నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గం సిరికొండ మండలంలోని చిమన్ పల్లి గ్రామానికి చెందిన సారంపల్లి ప్రసాద్ అనే వ్యక్తి బైరాన్ దేశంలో ఎత్తైన భవనంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడి తీవ్ర గాయాలు పాలైన ఘటన తెలుసుకొని. బైరన్ లో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ప్రసాద్ కు మెరుగైన వైద్యం అందించాలని.దకోలుకున్న తర్వాత ఇండియాకు రప్పించాలని అతని సోదరి నుంగూరి లత ఈరోజు లిహైదరాబాదులోని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి నివాసంలో కలవడం జరిగింది. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని వారి కుటుంబ నికి అండగా నిలుస్తుంది అన్నారు. బాధితుల వెంట జిల్లా ప్రధాన కార్యదర్శివెల్మ భాస్కర్ రెడ్డి, చీమనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఏనుగు రాజేందర్ రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొని మరియు ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఇండియా కు వచ్చిన తర్వాత మెరుగైన వైద్యం అందించి, ప్రభుత్వం తరుపున ఇందిరమ్మ ఇల్లు ప్రకటిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలా ఆదుకుంటానని చెప్పడం జరిగింది. ఫోన్ చేయగానే స్పందించిన రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కి, డిసిసి ప్రధానకార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

అమ్మ నాన్న ఫౌండేషన్ లో రూ 5,000 అందజేత



**తరిగోప్పుల (అక్షర రేఖ) ఆగస్టు:19** డిసిసి అధ్యక్షులు, నియోజవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి అదేశాల మేరకు తరిగోప్పుల మండల కేంద్రంలోని అంకుశాపురం గ్రామంలో నాగపురి శ్రీనివాస్ గౌడ్ కుమారుడు కొన్ని రోజులుగా అనరోగ్య కారణాలతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మండల యువజన నాయకుడు బైకాని బాలరాజు అమ్మ నాన్న ఫౌండేషన్ తరపునా ముందుకు వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఫౌండేషన్ తరపునా రూ 5,000 దహన సంస్కారలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఆయొక్క కుటుంబానికి మనోధైర్యం చెప్పి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అఖండ హరినామ సప్త చివరి రోజు పల్లకి సేవలో.... పరమాత్ములు పాండురంగడు

కోటగిరి /పోతంగల్ ఆగస్టు 19

**(అక్షరేఖ న్యూస్ ప్రతినిధి)** కోటగిరి మండల కేంద్రంలో పెద్ద హనుమాన్ మందిర్ వద్ద గత ఏడు రోజుల నుండి 13 బుధవారం నుండి 19 మంగళవారం వరకు, అఖండ హరినామ సప్తాహ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా హరిభక్త ప్రవచకులు, పండితులు బాలు మహారాజ్, రాములు మహారాజ్, నరేష్ మహారాజ్, పరమేశ్వర్ మహారాజ్, చైతన్య మహారాజ్, వామన్ మహారాజ్, లక్ష్మీకాంత్ మహారాజ్ లు ఉదయం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు కాకడ భజన, 10 గంటల నుండి 12 గంటల వరకు గాధ భజన సాయంత్రం నాలుగు గంటల నుండి ఐదు గంటల వరకు సుందరకాండ పారాయణం, రాత్రి 9 నుండి 11 గంటల వరకు హరి కీర్తనలు, రాత్రి12 గంటల నుండి ఉదయం నాలుగు గంటల వరకు హరి జాగరణ భజన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని పెద్దలందరు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రతిరోజు ఒకరు చొప్పున భక్తులు ఏర్పాటు చేశారు. ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఏడు రోజులు భక్తిశ్రద్ధలతో ఆలయ అభివృద్ధి కమిటీ అకొంటిత దీక్షతో చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, అధికారులు, హాజరై తీర్థప్రసాదాలు తీసుకుని భగవంతుని ఆశీస్సులు పొందారు. అనంతరం పరమేశ్వర్ నిర్వహించామని, కోటగిరి లో గత వారం రోజుల నుంచి



పండితులకు కావాల్సిన సౌకర్యాలను సమకూరుస్తూ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, గ్రామం మొత్తం ప్రజలు ఇంతటి వర్షాభావ పరిస్థితుల్లో కూడా ప్రతి ఒక్కరు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషదాయకమని, ఇంతటి మహా కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని దైవచింతనలో గ్రామ భక్త మహిళల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో రాత్రి 12 గంటల వరకు హరిభక్త ప్రవచనాలను ఆలకించడం ఇక్కడే చూడడం జరిగిందని, గ్రామాన్ని పరమాత్మ పాండురంగడు సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో ఉంచాలని, పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి తోడ్పాటు అందించిన ఆలయ అభివృద్ధి కమిటీకి తమ ఆశీస్సులు అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు హరిభక్త ప్రవచనంలో పాల్గొన్న పండితులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమనికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఆలయ అభివృద్ధి కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అప్పుడు ఆనకట్టలు కట్టలేదు... ఇప్పుడు నీళ్లు ఆపడం లేదు

**కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరంపై విషం చిమ్ముతుండ్లు**

**పార్వతీ బ్యారేజి గేట్లు ఎందుకు ఎత్తిండ్లో జవాబు చెప్పాలే**

**లక్షల క్యూసెక్కుల నీళ్లు సముద్రం పాలు చేస్తాండ్లు**

**ఈనాడు గోదారమ్మ గోడు కాంగ్రెస్సోళ్లకు కనబడుతలేదా**

**పార్వతి బ్యారేజ్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని :** 40ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు గోదావరినదిపై ఆనకట్టలు కట్టాలనే ఆలోచన చేయలేదని, ఈనాడు అధికారం లో ఉండి వృధాగా పోతున్న నీటిని ఆపాలని చూడటం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మంథని మండలం సిరిపురం సమీపంలోని పార్వతీ బ్యారేజీని గోదావరి విలాపం అనే పేరుతో స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ బారీ వర్షాలు పడి ఎగువనుంచి బారీగా వరదనీరు చేరి గోదావరినది నిండుగా ప్రవహిస్తోందని, నీళ్లు వృధాగా పోతుంటే గోదావరిననది కన్నీరు పెట్టుకుంటుం దన్నారు. ఈనాడు లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా ఉప్పు నీళ్లలో కలిపేస్తున్నారని, తనను ఎవరికి ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరిమాత గోస వెల్లబోసుకుంటుందన్నారు. ఆనాడు ప్రకృతికి విరుద్దంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రివర్స్ పంపింగ్ చేసి నీటిని పైకి తీసుకువస్తే శాపం తగులుతుందని అనుకున్నా కానీ నేడు నీళ్లన్ని వృధాగా పోయి సముద్రంలో కలుస్తుంటే ఆనాడు కేసీఆర్ చేసిన ఆలోచన ఎంతో గొప్పదని గోదావరినది చెప్తోందన్నారు. నీళ్లు వృధా పోతున్నా ఆపాలనే ఆలోచన చేయకుండా ఇటు రైతులకు, ప్రజలకు ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరినది మొరపెట్టుకుంటుందని, కళ్లున్న కాంగ్రెస్ నాయకులకు గోదావరినది గోస కన్పించడం లేదా అని ప్రశ్నించారు. ఆనాడు సాధ్యం కాదనుకున్న ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ విషం చిమ్ముతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు ఆపితే



ప్రాజెక్టు కట్టినోళ్లకు పేరు వస్తుందనే ఆలోచనతోనే ముఖ్య మంత్రి కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డ బరాజ్ దెబ్బతిందని చెప్తున్నారని, కానీ పార్వతీ బరాజ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకున్నా గేట్లు ఎత్తి నీళ్లను ఎందుకు వృధా చేస్తున్నారో జవాబు చెప్పాలన్నారు. ఒక ప్రాంతానికి పరిశ్రమనో ప్రాజెక్టు వస్తే దానిలో ఏదైనా సమస్య ఉంటే అక్కడి నాయకులు సరిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలే తప్ప దానిని పూర్తిగా పనికి రాకుండా చేయవద్దని హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి ఇప్పటికైనా వృధాగా పోతున్న గోదావరినీళ్లను ఆపి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సిరిపురం బరాజ్‌లో నీటిని ఆపితే ఈప్రాంతంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రౌండ్ వాటర్ పెరిగి వేసవి కాలంలోసైతం నీటి సమస్య తీరుతుందని ఆయన వివ రించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న మత్స్యకారులకు సైతం ఉపాధి మెరుగుపడుతుందని, ప్రభుత్వం ఈ ప్రాంత పాలకులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు యెగోళపు శంకర్ గౌడ్,గుజ్జుల రాజిరెడ్డి, ఆరేపల్లి కుమార్,తగరం శంకర్ లాల్, మిర్యాల ప్రసాదరావు, కాయితి సమ్మయ్య, మాచిడి రాజు గౌడ్, కొండ రవీందర్, కనవేణ శ్రీనివాస్ యాదవ్, ఇర్ఫాన్, అసిఫ్ ఖాన్, పోలు కనుకరాజు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# జనరిక్ మందుల ప్రమోషన్‌కై చర్యలు తీసుకోవాలి

**జనరిక్ మందులు వ్రాయని డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి**

**గ్రీవెన్స్ లో హనుమకొండ కలెక్టర్ కు పిర్యాదు చేసిన తెలంగాణ హాస్పిటల్స్, పేరెంట్స్ కోఆర్డినేషన్ కమిటి**

ప్రజా ఆరోగ్యం కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న తెలంగాణ ప్రభుత్వం మందుల వినియోగం, ప్రజా ఆరోగ్యం, డాక్టర్ల పనితీరుపై శ్రద్ధ తీసుకోవడం లేదని, జనరిక్ మందులు వ్రాయడం, ఇతర ప్రజా ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వం విడుదల చేసిన జి.ఒ లను అమలు చేయాలని తెలంగాణ హాస్పిటల్స్ - పేరెంట్స్ కోఆర్డినేషన్ కమిటి రాష్ట్ర అధ్యక్షులు బి. సతీష్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ సంయుక్తంగా హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ కు ఇచ్చిన పిర్యాదులో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2011 లో జారీ చేసిన జి.ఒ.ఎం.ఎస్ నంబర్ 54, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 2016 లో జారీ చేసిన అతిసాదారణమైన నోటిఫికేషన్ పార్ట్ 3, సెక్షన్ 4 ప్రకారం మెడికల్ కౌన్సిల్ లో రిజిస్టర్ అయిన ప్రతి డాక్టర్ వారు వ్రాసే మందులను జనరిక్ పేర్లతో మాత్రమే వ్రాయాలని నిబంధన ఉన్నప్పటికీ చాలా మంది డాక్టర్లు వ్రాయడం లేదని ఆ పిర్యాదులో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్దంగా ప్రవర్తించే డాక్టర్లపై, హాస్పిటల్స్ పై వృత్తిపరమైన చెడు ప్రవర్తనకు పాల్పడినందుకు క్రమశిక్షణ చర్యలతో పాటు, అపరాధ రుసుము వేసి చర్యలు తీసుకునే అధికారం ఉన్నతాధికారులకు ఉందని నిబంధనలు ఉన్నపటికీ అలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, ఎంసిఐ నిబంధనల ప్రకారం వివిధ



ప్రజా ఆరోగ్య సమస్యలు, జనరిక్ మందుల వినియోగం కోసం ప్రజలను చైతన్యం చేయడంతో పాటు, అమలు తీరుపై సమీక్ష జరపడం కోసం జిల్లా కలెక్టర్ చైర్మన్ హోదాలో జిల్లా స్థాయి కమిటీ (డి ఎల్ సి) నియమించాలని సూచనలు ఉన్నపటికీ అలాంటి కమిటీ నియమించలేదని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వెంటనే పేరెంట్స్, అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు ఫార్మసీ కంపెనీలతో కుమ్ముక్కైన డాక్టర్ల దోపిడీని అరికట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఎఫ్ నాయకులు ఐతం నగేష్, న్యాయవాదులు మొగిలయ్య, ఎగ్గడి సుందర్ రామ్ లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీ ఉపాధ్యక్షులు

భరోసా ఇచ్చిన గంగం నర్సింహా రెడ్డి



**నర్మేట్ట (అక్షర రేఖ) ఆగస్టు:19** డిసిసి అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు నర్మేట్ట మండల కేంద్రంలో మడికొండ నర్సయ్య సతీమణి మడికొండ అండాలు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి అండాలు కుటుంబ సభ్యులను భర్త నర్సయ్య, కుమారుడు శేఖర్, కుమార్తె రాష్ట్ర నాయకురాలు వరలక్ష్మీ, శ్రీను, తిరుపతి లను పరామర్శించి ఓదార్చారు. మృతికి గల కారణాలను భర్త నర్సయ్యను అడిగి తెలుసుకున్నారు. అండాలు కుటుంబానికి అన్ని విధాలుగా సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మహిళాఅధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మీ, నర్మేట్ట గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీగుళ్ళ భూపతిరెడ్డి, గడ్డం మహేష్, శివరాత్రి మహేష్, కొలిపాక స్వామి, ఆనందాసు నాగరాజు, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై నిరసన తెలిపిన ఎంపీ వంశీకృష్ణకు అభినందనలు

**జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కిషన్ రెడ్డి**

**జగిత్యాల :** తెలంగాణకు న్యాయంగా కేటాయించిన ఎరువులను బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లించడంతో రాష్ట్రంలోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనిపెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నిరసన తెలుపడాన్ని రైతులతో పాటు జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి అభినందించారు. మంగళవారం కిషన్ రెడ్డి జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమంటూ పార్లమెంట్ లో వాయిదా తీర్మానం ఇవ్వడమే కాకుండా పార్లమెంట్ ముందు ఎంపీ వంశీకృష్ణ నిరసన తెలుపడంరైతాంగం పట్ల అయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు.యూరియా కోసం రైతులు పడుతు న్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి తగినంత యూరియాను అందించాలని, దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని రైతుల కోసం పార్లమెంట్ లో బీజేపీ ప్రభుత్వాన్ని నీలదీసిన ఎంపీ వంశీకృష్ణ ను రైతులు అభినందిస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. యువకుడైనా ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ని ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇది నామ్ కే వాస్తే ప్రభుత్వం

**హైదరాబాద్ :** గత పది రోజులుగా ఏ వార్త పత్రికల్లో చూసినా ముఖ్యమంత్రి సమీక్షా నిర్వహించారని, జిల్లా ఇంచార్జ్ మంత్రులు పరిశీలిస్తున్నారు అని,అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని ప్రకటనలు ఇస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపితే ఏం జరుగుతుంది అనే దానికి నిదర్శనం నిన్న రామంతాపూర్ లో ఆరుగురు మృతి చెందిన సంఘటన ఈ ప్రభుత్వం నామ్ కే వాస్తే నా, కాంకే వస్తే నా అని మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. విద్యుత్ ఘాతానికి రామంతపూర్ లో ఆరుగురు మృతిచెందిన సంఘటనకు నిరసనగా రామంతపూర్ బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందులో బిఆర్ఎస్ ఉప్పల్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పనిచేస్తున్నాడా లేదా అనే దానికి నిదర్శనం రామంతపూర్ బందు. ఈ బందులో రాజకీయ పార్టీలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. చనిపోయిన కుటుంబాలకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. కాంకే వాస్తవ ఐదు లక్షలు కేటాయిస్తామంటే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

## ప్రజారోగ్య పరిరక్షణే లయన్స్ క్లబ్ లక్ష్యం

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి**

**కోరుట్ల :** ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళికాయుతంగా ముందుకె ళు తున్నామని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. ఉచిత మోతె బిందు శస్త్రచికిత్సలు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల లో మెరుగైన సేవా సంకల్పంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం మండలంలోని చిన్న మెట్‌పల్లి గ్రామంలోని రెడ్డి సంఘ భవనం నిర్వహించారు.ఈ శిబిరంలో 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 22 మందికి మోతె బిందు సమస్యతో బాధపడుతున్న వారిగా గుర్తించి, ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్ ద్వారా తరలించారు. ప్రతీ ఒక్కరికి రూ. 20వేల ఎల్ ఓసీ సర్జరీలు కోరుట్ల లయన్స్ క్లబ్ తరపున ఉచితంగా చేయించారు. శస్త్ర చికిత్స అనంతరం ఈ నెల 21న తిరిగి చిన్న మెట్‌పల్లి కి భద్రతగా తీసుకురానున్నట్లు క్లబ్ అధ్యక్షుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్, లయన్స్ క్లబ్ నాయకులు గుంటుక సురేష్ బాబు, అజయేంధర్ రావు, ఉషాకిరణ్, కుందారపు మహేంధర్, కేజీ క్రిష్ణ, కల్లెం గంగారెడ్డి, బెజ్జంకి శ్రీనివాస్ రావు, రాంనారాయణ,ఆదర్శ యూత్ సభ్యులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఆరోగ్య చైతన్యం, అవసరమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ నిరంతరంగా కృషి చేస్తోందని లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి తెలిపారు.

## ఆగస్టు 23 నుండి 31 వరకు 9 రోజుల పాటు వేడుకలు

**రోజుకొక వినూత్న కార్యక్రమం**

**క్రీడా వేడుకల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి**

దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించినంత ఘనంగా తెలంగాణ రాష్ట్రం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించబోతుందని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు మినిస్టర్స్ క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలపోస్టర్ ను అయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రం కూడా నిర్వహించినంత ఉత్సాహభరితంగా దాదాపు తొమ్మిది రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలను నిర్వహించబోతున్నామని ఆయన అన్నారు.ఆగష్టు 23వ తేదీ నుండి 31వ తేదీ వరకు హైదరాబాద్ నగరం లోని స్పోర్ట్స్ అథారిటీ క్రీడా ప్రాంగణాలతోపాటు అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ క్రీడా కార్యక్రమాలకు రూపకల్పన చేశామని తెలిపారు ఈ ఉత్సవాలలో ఏడాది వయసున్న పిల్లలనుంచి 70 ఏళ్ల కు పైబడినసీనియర్ సిటిజన్స్ వరకు ఈ కార్యక్రమాలలో పాల్గొనే విధంగా రోజుకొక కార్యక్రమం చొప్పున రూపకల్పన చేశామని తెలిపారు. క్రీడల పట్ల అవగాహన ఆలోచన ఆచరణ అన్న విధంగా ఈ జాతీయ క్రీడా దినోత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున క్రీడాభిమానులు పాల్గొనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు యావత్ క్రీడా కుటుంబ సభ్యులు మద్దతు తెలియజేయాలని ఆయన కోరారు.

# మనమంతా ఏకం కావాలి



-మొదటిపేజీ తరువాయి

చేస్తున్న ఎన్డీయే ఒక పక్కన, అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించే, రాజ్యాంగబద్ధ సంస్థలను పరిరక్షించే ఇండియా కూటమి మరోవైపు ఉన్నాయని అన్నారు, ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ప్రకటించిన తరువాత రేవంత్‌రెడ్డి తన నివాసంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు.

**మనమంతా ఏకం కావాలి**

ఇండియా కూటమి రాజకీయ పార్టీలకు అతీతంగా, వ్యవసాయ కుటుంబంలో జన్మించిన తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని అభ్యర్థిగా ఎంపికచేసిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. 'దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన, ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దిన పీవీ నరసింహారావు తరువాత తెలంగాణకు చెందిన వ్యక్తి రెండో అత్యున్నత పదవికి పోటీకి ప్రకటించడం మనందరికీ గర్వకారణం. తెలుగు ప్రజలుగా రాజకీయాలకు అతీతంగా ఆత్మప్రబోధనానుసారం ఓటు వేయాలి. ఆయనను గెలిపించుకోవాల్సిన బాధ్యత తెలుగువారందరిది. మొత్తం 42 మంది లోక్‌సభ సభ్యులు, 18 మంది రాజ్యసభ సభ్యులం ఒకతాటిపైకి వచ్చి మద్దతు ప్రకటించాలని కోరుతున్నా. టీడీపీ, బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, ఎంఐఎం, జనసేన పార్టీల నాయకులు చంద్రబాబు, కె.చంద్రశేఖర్‌రావు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అసదుద్దీన్ ఒవైసీ, పవన్ కళ్యాణ్‌ను తెలంగాణ ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేస్తున్నా. బీజేపీ పార్లమెంట్ సభ్యులను, ఉభయ కమ్యూనిస్టు పార్టీలను కూడా కోరుతున్నా. రాజకీయాలకు అతీతంగా మనం ఏకం కావాల్సిన సందర్భం ఇది'అని రేవంత్ చెప్పారు.

**తమిళ, తెలుగు రాష్ట్రాల మధ్య పోటీకాదు**

'1991లో ప్రధాని రేసులో ఉన్న పీవీ నరసింహారావు నంద్యాల ఎంపీగా పోటీ చేసినపుడు.. కాంగ్రెస్, టీడీపీ సిద్ధాంతపరంగా పూర్తి వైరుధ్యం ఉన్నప్పటికీ ఎన్టీఆర్ ఆరోజు పీవీపై పోటీ పెట్టకుండా రాజకీయ విజ్ఞతను ప్రదర్శించారు. ఈరోజు ఒక తెలుగు వ్యక్తి ఉపరాష్ట్రపతి అయ్యే అవకాశం, ఆ తరువాత రాష్ట్రపతిగా ఎన్నికయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో పార్టీలు విజ్ఞత ప్రదర్శించాలి'అని రేవంత్‌రెడ్డి చెప్పారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా మీరు ఉభయ రాష్ట్రాల్లోని పార్టీ నాయకులను వ్యక్తిగతంగా కలుస్తారా? అని అడిగిన ప్రశ్నకు సీఎం స్పందిస్తూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతునివ్వా లని బహిరంగంగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా అని బదులిచ్చారు. బీఆర్ఎస్‌ను ఎలా మద్దతు అడుగుతారని ప్రశ్నించగా.. 'జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి కాదు. పార్టీ సభ్యత్వం లేదు. కాంగ్రెస్ ఎంపిక చేయలేదు. ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి'అని అన్నారు. ఇది తమిళ, తెలుగు రాష్ట్రాల మధ్య పోటీ కాదని వ్యాఖ్యానించారు. ఓబీసీ బండారు దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలని డిమాండ్ చేసిన మీరు.. ఇప్పుడు ఓబీసీ వ్యక్తిని ఎన్డీయే నిలబెడితే ఎందుకు వ్యతిరేకిస్తున్నారన్న ప్రశ్నకు సీఎం స్పందిస్తూ 'జస్టిస్ సుదర్శన్‌రెడ్డి బలహీన వర్గాలకు బలమైన గొంతుక. రాష్ట్రపతి వద్దనున్న బీసీల రిజర్వేషన్ల బిల్లును అడ్డుకుంటున్న ఎన్డీయే అభ్యర్థి, బలహీనవర్గాల వ్యక్తా.? బలహీనవర్గాలకు అండగా నిలబడాల్సిన వ్యక్తా'అని సీఎం ఎదురు ప్రశ్నించారు

# తెలంగాణపై కేంద్రం వివక్ష




-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'మా వాటా మాకు ఇవ్వండి – తెలంగాణ రైతుల్ని కాపాడండి' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ ఆందోళనలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంకగాంధీ పాల్గొని మద్దతు తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్వహిస్తున్న యూరియా పోరాటానికి అండగా ఉంటానని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం సభలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్లకార్డు చేతబట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూరియా సమస్య పరిష్కారం కోసం ఢిల్లీలో ఆందోళన కార్యాచరణపై ఎంపీలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. తెలంగాణకు యూరియా ఇవ్వాలంటూ నిరసన, ఆందోళన చేపడుతున్న రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులనూ కలిసి సమస్యలు వివరిస్తున్నారు. మంగళవారం కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు కాంగ్రెస్ ఎంపీలు వినతిపత్రం అందజేశారు. వారంలో 62 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణకు ఇస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు ఎంపీలు తెలిపారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయండి

-మొదటిపేజీ తరువాయి

కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు. స్థూలంగా వివరాలు ఇవీ..

**నిబంధనల ప్రకారమే నిర్మాణం**

"కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం నిబంధనల ప్రకారమే జరిగింది. ప్రస్తుత అధికార పార్టీ కాంగ్రెస్.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏదో ఒక సాకుతో ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నించింది. ఎన్నికల ప్రచారంలో కూడా దానిపై విమర్శలు గుప్పించింది. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజీ ఒక పియర్ కుంగింది. దీనికి డిజైనింగ్, ఇంజినీరింగ్‌తో ఎలాంటి సంబంధంలేదు.

**కమిషన్ మమ్మల్ని తప్పుదోవపట్టించింది**

గత ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పనలో వచ్చిన పేరును దెబ్బతీయాలన్న ఏకైక లక్ష్యంతో 2014 నుంచి 2023 దాకా మా హోదాలకు సంబంధించిన గత ప్రవర్తనపై ఈ ప్రభుత్వం విచారణకు జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అది కమిషన్స్ ఆఫ్ ఎంక్వరీ చట్టానికి విరుద్ధం. అలా నియమించే పరిధి ప్రభుత్వానికి లేదు. ఈ చట్టం కింద ఏర్పాటైన కమిషన్‌లకు న్యాయ విచారణలు నిర్వహించే పరిధి లేదు. అవి కేవలం వాస్తవాలను వెల్లడించాలి. గత ప్రవర్తన ఆధారంగా బాధ్యతలను నిర్ధారించలేవు. కానీ కమిషన్ మా ప్రతిష్ఠను ప్రభావితం చేసేలా నివేదిక రూపొందించింది. సాక్షిగా మాకు సమన్లు జారీ చేయడం ద్వారా జస్టిస్ ఘోష్ కమిషన్ మమ్మల్ని తప్పుదోవపట్టించింది. నివేదిక ఓ వ్యక్తి ప్రతిష్ఠపై దుష్ప్రభావం చూపుతుందన్నపుడు నోటీసు జారీ చేయడంతోపాటు ఆ వ్యక్తికి సాక్షులను ప్రశ్నించే అవకాశం కల్పించాలి. అలా అవకాశం ఇవ్వకుండా నివేదిక సమర్పించడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం. జస్టిస్ ఘోష్ కమిషన్ గత నెల 31న ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక పక్షపాతంతో, ముందస్తు నిర్ణయాలతో, మా పరువుకు నష్టం కలిగించే వ్యాఖ్యలతో ఉంది. ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఈనెల 4న నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ నేపథ్యంలో ఇలా చెప్పవలసి వచ్చింది. నివేదిక కాపీని మాకు అందజేయకుండా ప్రభుత్వం.. మీడియా ప్రచురణలకు ఇవ్వడం దురుద్దేశపూరితం. సాధారణ ప్రజల దృష్టిలో మమ్మల్ని అప్రతిష్ఠపాల్జేయడమే. అందుకే నివేదికను రద్దుచేయాలి" అని వారు పిటిషన్‌లలో విజ్ఞప్తి చేశారు.

# పడకేసిన అభివృద్ధే మైనస్

రాజమండ్రి

వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై పడిన ముద్రను చెరిపేసుకోవాల్సి ఉంది. ఒకేసారి ఆయన ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో నెంబర్ వన్ గా నిలిచిన జగన్ డెవలప్ మెంట్ విషయంలో మాత్రం వెనకపడ్డారనే చెప్పాలి. పోర్టులు, మెడికల్ కళాశాలలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పాలనను ప్రజలకు చేరువ చేసినప్పటికీ ఆయనకు అభివృద్ధికి సంబంధించి మాత్రం బ్యాక్ బెంచ్ కే పరిమితమయ్యారు. ఆ ముద్రను మాత్రం చెరపేసుకోవాలని వైసీపీ కార్యకర్తలే కోరుతున్నారు. ముఖ్యంగా పారిశ్రామిక సంస్థలతో పాటు రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి పెట్టడంలో ముందుండేలా ఎన్నికల హామీలను అమలు చేయాలని కూడా కార్యకర్తలు కోరుకుంటున్నారు.. తన ఆలోచనలు ఎలా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను కూడా అనుసరిస్తానని చెప్పగలగాలి. మొన్నటి ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కూడా ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వచ్చినప్పటికీ జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని చెప్పి ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారు. అదే పంథాను జగన్ కూడా వచ్చే ఎన్నికల్లో అనుసరించి, ప్రజలకు వివరించగలిగితేనే ప్రజలు కూడా విశ్వసించే అవకాశముందని కార్యకర్తలు గట్టిగా నమ్ముతున్నారు. వచ్చే ఎన్నికల్లో హామీల విషయంలో ఎంత నిక్కచ్చిగా ఉంటారో అలాగే అభివృద్ధికి సంబంధించిన హామీలను కూడా జనం ముందుంచడంలో జగన్ ముందుండాలని క్యాడర్ కోరుకుంటుంది.ఒకరకంగా చెప్పాలంటే పోలవరం ప్రాజెక్టు విషయంలో జగన్ మనసులో మరో అభిప్రాయానికి తావులేదు. అదే సమయంలో రాజధాని అమరావతి విషయంలోనూ అదే స్టాండ్ ను బయటపెట్టగలగాలి. తాను అధికారంలోకి వచ్చినా అమరావతి రాజధాని నిర్మాణం కొనసాగుతుందని చెప్పాలి. అప్పుడే ప్రజలు విశ్వసిస్తారు. గతంలో మూడు రాజధానులంటూ చేసిన ప్రతిపాదనను మూడు ప్రాంతాల వారు విశ్వసించ లేదనడానికి గత ఎన్నికల ఫలితాలే ఉదాహరణ. వచ్చే ఎన్నికల్లోనూ దానిపై ఏమీ మాట్లాడకోకుండా తప్పించుకోవాలని చూస్తే ముఖ్యంగా మధ్య, ఎగువ మధ్య తరగతి, కోస్తాంధ్ర ప్రజల నుంచి జగన్ ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్న హెచ్చరికలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. మరి జగన్ తన వాదనకే కట్టుబడి ఉంటారా? లేదా? అన్నది ఆయనకే వదిలేయాల్సి ఉంది

## ఎనర్జీ ఆడిట్‌లో తొలి ఆలయం గుట్ట

హైదరాబాద్, యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి నాలుగు ఐఎసఓ సర్టిఫికేషన్ పురస్కారాలు లభించాయి. దేశంలోనే ఎనర్జీఆడిట్ నిర్వహించిన మొట్ట మొదటి ఆలయంగా గుట్ట రికార్డు సొంతం చేసుకుంది. స్వామివారి అన్న, ప్రసాదాల్లో అత్యున్నత ప్రమాణాలు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సంతృప్తికరమైన దైవదర్శనం తదితర అంశాలకు ఈ నాలుగు అవార్డులు లభించాయి. గత రెండు నెలలుగా హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఆధ్వర్యంలో ఐఎసఓ ఇన్‌స్పెక్షన్ సర్టిఫికేషన్, ఆడిట్‌ను గుట్టలో విజయవంతంగా నిర్వహించారు. కాగా ఈ ఐఎసఓ సర్టిఫికెట్లను సచివాలయంలో మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, సీఎస్ రామకృష్ణా రావు సమక్షంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, దేవాదాయశాఖ కమిషనర్, యాదగిరిగుట్ట కార్యనిర్వహణాధికారి వెంకట్ రావులకు అందచేశారు. కాగా, యాదగిరిగుట్ట ఆలయ ఖజానాకు 28 రోజుల్లో రూ.2.35 కోట్ల హుండీ ఆదాయం సమకూరింది. భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను మంగళవారం కొండకింద వ్రత మండపంలో లెక్కించారు.

# ఉపరాష్ట్రపతి బరిలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

న్యూఢిల్లీ:

'ఏ రాజకీయ పార్టీతో నాకు సంబంధం లేదు. ఏ పార్టీలో నాకు సభ్యత్వం లేదు. రాజకీయాలతో సంబంధం లేని వారిని ఎన్నుకోవాలని వాళ్లు భావించినట్లుంది. రాబోయే రోజుల్లో అన్ని పార్టీల ఎంపీలను వ్యక్తిగతంగా కలిసి, నా అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని, ఓటు వేయాలని కోరతా. దేశ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడానికి నిరంతరం కృషి చేస్తా' ఉప రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అనూహ్య నిర్ణయం తీసుకుంది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బూచిరెడ్డి సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం ఇండియా కూటమి నేతలతో కలిసి ఈ మేరకు ప్రకటన చేశారు. దేశంలో రెండో అత్యున్నత పదవికి జరగనున్న ఈ ఎన్నికలను 'సైద్ధాంతిక యుద్ధం'గా ఖర్గే అభివర్ణించారు. అందుకే విపక్షాలన్నీ ఐక్యంగా పోటీ పడుతున్నాయన్నారు. కాగా అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పక్ష అభ్యర్థి, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌తో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పోటీ పడనున్నారు. సెప్టెంబర్ 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల కోసం జస్టిస్ సుదర్శన్ రెడ్డి, రాధాకృష్ణన్‌లు బుధవారం తమ నామినేషన్లు దాఖలు చేయనున్నారు. బుధవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ (పార్లమెంటు పాత భవనం)లో ఇండియా కూటమి సమావేశం జరగనుంది.

**ఏకగ్రీవ నిర్ణయం**

మంగళవారం మధ్యాహ్నం ఖర్గే నివాసంలో, ఆయన అధ్యక్షతన జరిగిన ఇండియా కూటమి భేటీకి విపక్ష పార్టీల నేతలు శరద్‌పవార్, సంజయ్ రౌత్, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, డెరిక్ ఓబ్రియెన్, కనిమొళి, తిరుచ్చి శివ, జాన్ బ్రిట్టాస్, ధర్మేంద్ర యాదవ్, ప్రమోద్ తివారీ, రజని పాటిల్, అర్విండ్ సావంత్, ఎంఏ బేబీ తదితరులు హాజరయ్యారు. అంతా కలిసి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరును విపక్ష కూటమి అభ్యర్థిగా ఖరారు చేస్తూ ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఇండియా కూటమి నుంచి వైదొలగిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కూడా ఈ నిర్ణయానికి మద్దతు ప్రకటించింది. ఈ సమావేశానంతరం ఖర్గే విపక్షాల సంయుక్త ప్రకటనను మీడియాకు చదివి విన్పించారు.

**పేదల పక్షపాతి**

'సుదర్శన్ రెడ్డి దీర్ఘకాలం పాటు న్యాయ సేవలందించారు. దేశంలోని ప్రఖ్యాత, ప్రగతిశీల న్యాయవేత్తలలో ఒకరు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా విశిష్టమైన సేవలు అందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం పోరాడారు. ఆయన తీర్పుల్లో పేదల పక్షపాతం స్పష్టంగా కనిపిస్తుంది. రాజ్యాంగ పరిరక్షణ, ప్రాథమిక హక్కుల కాపాడేందుకు కృషి చేశారు. విపక్ష పార్టీలన్నీ ఒకే పేరుకు అంగీకారం తెలపడం సంతోషంగా ఉంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వంపై ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయం. ఎప్పుడైతే ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ముప్పు ఎదురవుతుందో అప్పుడు విపక్షాలన్నీ ఏకమై ఇందుకు వ్యతిరేకంగా పోరాడతాయి..'అని ఖర్గే పేర్కొన్నారు.

**దక్షిణాది వర్సెస్ దక్షిణాది!**

జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో అనివార్యమైన ఉప రాష్ట్రపతి ఎన్నికను ఏకగ్రీవం చేయాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే చివరివరకు ప్రయత్నించింది. కాంగ్రెస్ సహా అన్ని పార్టీలను రాధాకృష్ణన్‌కు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరింది. ఏ కూటమిలోనూ లేని వైఎస్సార్‌సీపీ, బీజేడీ వంటి పార్టీల అధినేతలతో ఈ మేరకు బీజేపీ నేతలు చర్చలు జరిపారు. మంగళవారం సైతం రాధాకృష్ణన్ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని బీజేపీ పిలుపునిచ్చింది. అయితే ఆ విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి దక్షిణాది రాష్ట్రానికే చెందిన రాజకీయేతర వ్యక్తిని బరిలో దింపాలని నిర్ణయించింది. ఊహించని విధంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరును తెరపైకి తెచ్చింది. తద్వారా ఉప రాష్ట్రపతి ఎన్నికను దక్షిణాది వర్సెస్ దక్షిణాది అన్నట్టుగా మార్చివేసింది. ఎన్డీయే తమ అభ్యర్థిగా..తమిళనాడుకు చెందిన, ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బరిలోకి దింపిన నేపథ్యంలో.. డీఎంకే ఆయన వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

**ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకే బలం**

ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి లోక్‌సభ, రాజ్యసభలో కలిపి మొత్తం 782 మంది ఓటర్లు ఉన్నారు. ఎవరైనా గెలవాలంటే 394 ఓట్లు అవసరం. కాగా ఎన్డీఏకు లోక్‌సభలో 293 మంది, రాజ్యసభలో 129 మంది సభ్యుల (మొత్తం 422) మద్దతు ఉంది. ఇండియా కూటమికి లోక్‌సభలో 234 మంది, రాజ్యసభలో 96 మంది (మొత్తం 330) మద్దతు ఉంది. ఇక ఏ కూటమికీ చెందనివారు 30 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం ఎన్డీఏ ఆధిక్యం సుస్పష్టంగా ఉన్నప్పటికీ, ఎన్నిక ఏకగ్రీవం కాకుండా ప్రతిపక్షాలు తమ అభ్యర్థిని బరిలోకి దింపాయి. వ్యవసాయ కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి.. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి 1946 జూలై 8న రంగారెడ్డి జిల్లా కందుకూరు రెవెన్యూ మండలం ఇబ్రహీంపట్నం తాలూకా ఆకుల మైలారం గ్రామంలో బూచిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి, అనసూయమ్మ దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. సుదర్శన్‌రెడ్డికి భార్య పద్మారెడ్డి, ఇద్దరు కుమారులు శశిధర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, కుమార్తె సుమిత (ప్రస్తుతం అమెరికాలో) ఉన్నారు. ఆయన ఆకుల మైలారం గ్రామంతో పాటు యాచారం మండలం కుర్మిద్దలోని తన బంధువుల ఇంట్లో ఉంటూ ప్రాథమిక విద్యను అభ్యసించారు. ఆ తర్వాత పదో తరగతి వరకు హైదరాబాద్ శాలిబండలోని రిఫైన్ ఎయిడెడ్ స్కూల్‌లో చదివారు. నగరంలోని వివేకవర్ధిని కళాశాలలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేశారు. ఉస్మానియా వర్సిటీలో ఎల్ఎల్‌బీ చదివారు. 1971లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా పనిచేశారు. సిటీ సివిల్ కోర్టు (హైదరాబాద్), ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పలు కేసుల్లో సమర్థవంతమైన వాదనలు వినిపించారు. 1988 ఆగస్టు 8న హైకోర్టులో రెవెన్యూ శాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది (1988%–%1990)గా నియమితులయ్యారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గా స్వల్పకాలం విధులు నిర్వర్తించారు. ఏవీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలోని విద్యా సంస్థలకు కార్యదర్శిగా, కరస్పాండెంట్‌గా పనిచేశారు. 1993%–%94 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబర్ 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. 2007 జనవరి 12న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టి.. 2011 జూలై 8న పదవీ విరమణ పొందారు. 2013లో లోక్‌పాల్, లోకాయుక్త చట్టం ఆమోదం పొందిన తర్వాత అదే ఏడాది గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. అయితే వ్యక్తిగత కారణాలతో అదే ఏడాది ఆ పదవి నుంచి వైదొలిగారు.

**అందరి మద్దతూ కోరతా**

ఢిల్లీలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

ఘన స్వాగతం పలికిన విపక్ష పార్టీల ఎంపీలు

జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి మంగళవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, రఘురాంరెడ్డి, మల్లు రవి, బలరాం నాయక్‌లతో పాటు రాజీవ్ శుక్లా సహా ఇతర విపక్ష పార్టీల ఎంపీలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి తనను ఎంపిక చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో అన్ని పార్టీల ఎంపీలను వ్యక్తిగతంగా కలిసి, తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాల్సిందిగా, ఓటు వేయాల్సిందిగా కోరతానని చెప్పారు. దేశ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి మంగళవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, రఘురామిరెడ్డి, మల్లు రవి, బలరాం నాయక్‌లతో పాటు రాజీవ్ శుక్లా సహా ఇతర విపక్ష పార్టీల ఎంపీలు ఘనస్వాగతం పలికారు.

**ఆకుల మైలారంలో ఆనందోత్సాహాలు**

కందుకూరు: జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయన స్వగ్రామమైన ఆకుల మైలారంలో పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక యువత బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. తమ గ్రామంలో పుట్టి పెరిగిన వ్యక్తి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికవడంతో ఆనందంగా ఉందని వారన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్న ఆయన.. గ్రామ పరిధిలోని మాలగూడ సమీపంలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఓ ఇల్లు నిర్మించుకున్నారు. అప్పుడప్పుడు ఇక్కడికి వచ్చి వరి పంట, పండ్ల తోటలు పరిశీలించి వెళ్తుంటారు.








# ఫన్నీగా 'బిగ్‌బాస్ 9' అగ్నిపరీక్ష ప్రోమో

ఇప్పటివరకు బిగ్‌బాస్ తెలుగు షో 8 సీజన్లు పూర్తి చేసుకుంది. వచ్చే నెల 7 నుంచి కొత్త సీజన్ ప్రారంభం కానుంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి సామాన్యులకు ఎక్కువగా తీసుకునే ఉద్దేశంతో అగ్నిపరీక్ష పేరుతో పోటీ పెడుతున్నారు. రెండు వారాల పాటు సాగనున్న ఈ పోటీలో పలు గేమ్స్ పెట్టి చివరగా ముగ్గురు సామాన్యులని ఎంపిక చేయనున్నారు. ఈ క్రమంలోనే తొలి ఎపిసోడ్‌కి సంబంధించిన ప్రోమోని రిలీజ్ చేశారు. అగ్నిపరీక్ష షోకి శ్రీముఖి యాంకర్ కాగా.. గత సీజన్లలో పాల్గొన్న అభిజిత్, నవదీప్, బింధుమాధవి జడ్జిలుగా వ్యవహరిస్తారు. మొత్తం 45 మంది సామాన్యులకు పలు పోటలు పెట్టి చివరగా ముగ్గురుని ఎంపిక చేస్తారు. తొలి ఎపిసోడ్ ప్రోమో బట్టి చూస్తుంటే ఇది కూడా ఎంటర్‌టైనింగ్‌గానే ఉండబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా యాంకర్, జడ్జిలని చూసేసరికి చాలామంది కాస్త మొహమాటపడుతుంటారు. అగ్నిపరీక్షలో మాత్రం జడ్జిలతో మాట్లాడుతూ, యాంకర్ శ్రీముఖికి కౌంటర్స్ ఇస్తూ సామాన్యులు బాగానే ఫన్నీగా ఉన్నారు. ఈ ప్రోమోలో ఇద్దరమ్మాయిలు, ఓ అబ్బాయి వచ్చాడు. వాళ్లతో శ్రీముఖి-నవదీప్-బింధుమాధవి చేసిన సందడి ప్రోమోలో చూడొచ్చు. ఆగస్టు 22 నుంచి సెప్టెంబరు 5 వరకు ఈ అగ్నిపరీక్ష గేమ్ షో ఉండనుంది.




## ఏ కూలీ చిత్రాన్ని అందుకుంటుందా..?
## తారక్, హృతిక్ రోషన్ వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఇవే

టాలీవుడ్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ ఇచ్చిన చిత్రం వార్ 2  అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్  మరో లీడ్ రోల్‌లో నటించాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటించిన ఈ మూవీ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్‌తో స్ట్రీనింగ్ అవుతోంది. కాగా మేకర్స్ వార్ 2 వరల్డ్ వైడ్ తాజా వసూళ్లను ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. వార్ వరల్డ్‌వైడ్‌గా రూ.300.50 కోట్లు గ్రాస్ రాబట్టింది. వీటిలో ఇండియా నుంచి రూ.240 కోట్లు వసూళ్లు చేయగా.. ఓవర్సీస్‌లో రూ.60.50 కోట్లు రాబట్టింది. అయితే వార్ 2తోపాటే విడుదలైన కూలీ సినిమా కలెక్షన్లతో పోలిస్తే ఈ ఫిగర్ తక్కువే. కూలీ వరల్డ్‌వైడ్‌గా రూ.404 కోట్లకుపైగా వసూళ్లతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. మరి కూలీ సినిమా వసూళ్లను వార్ 2 చేరుకుంటుందా..? అనేది చూడాలి. వార్ 2 %=ఖీ వాజూం ఖఅఅజవతీంవ%లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వచ్చిన ఆరో సినిమా వార్ 2. మరి సెకండ్ వీక్‌లో వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఎలా ఉంటాయో తెలియాలంటే వెయిట్ చేయాల్సిందే.

# సితార పోస్ట్ వైరల్.. ఇంతకీ ఏమైంది?

ఇప్పుడంతా సోషల్ మీడియా జమానా. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అన్ని రకాల ఫ్లాట్‌ఫామ్స్‌లో కనిపిస్తున్నారు. అయితే సోషల్ మీడియా వల్ల మంచి ఉన్నట్లే చెడు కూడా బోలెడంత ఉంది. ఫేక్ అకౌంట్ల బాధ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. సెలబ్రిటీలు, వాళ్ల పిల్లలు వీటి బారిన పడుతుంటారు. ఇప్పుడు మహేశ్ బాబు కూతురు సితారకు కూడా అలాంటి అనుభవమే ఎదురైనట్లు ఉంది. దీంతో ఓ పోస్ట్ పెట్టింది. క్లారిటీ ఇచ్చింది. 'నా పేరు మీద పలు ఫేక్ అకౌంట్స్ ఉన్నట్లు దృష్టికి వచ్చింది. ఫ్రెండ్స్, ఫ్యామిలీ.. నాకు ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రమే అకౌంట్ ఉంది. ఇదే నా అఫీషియల్. ఏదైనా చెప్పాలనుకుంటే దీని ద్వారా చెబుతా. వేరే ఏ సోషల్ మీడియాలోనూ నాకు ఖాతా లేదు' అని సితార ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. మరి సితారకు ఈ మధ్య కాలంలో ఫేక్ అకౌంట్స్ వల్ల ఏదైనా సమస్య ఎదురైందేమోనని అనిపిస్తుంది. లేదంటే సడన్‌గా ఇప్పుడెందుకు ఈ పోస్ట్ పెడుతుంది? సితార విషయానికొస్తే క్లాసికల్ డ్యాన్స్ లాంటివి నేర్చుకుంటుంది. ప్రస్తుతానికైతే టీనేజర్. నటి అవుతానని గతంలో ఓసారి చెప్పింది. మరి ఎప్పుడు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తుందో చూడాలి? మహేశ్ బాబు విషయానికొస్తే రాజమౌళితో సినిమా చేస్తున్నారు. పదిరోజుల క్రితం మహేశ్ పుట్టినరోజు సందర్భంగా ఏదైనా అప్డేట్ వస్తుందని అభిమానులు ఎదురుచూశారు కానీ నవంబరులోనే అలాంటివి ఉంటాయని రాజమౌళి క్లారిటీ ఇచ్చారు.



Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharareкhadaily@gmail.com